నిరాడంబర వివిక్త నిష్కళంక కవి- 'మధుర' కవి నాళం

"శిరము నేటికీ
వంచెదే చిన్న పువ్వు!
పరుల దృష్టి పథంబునఁ
బడకయుండ?
ఇంచుకొకసారి నెమ్మోము
నెత్తితేని
జనులు తమ కన్నుఁగవ
నద్దుకొనరె నిన్ను?"

చిన్ని పువ్వుని మధురకవి నాళం కృష్ణారావు. తేనె చినుకులు కావ్యంలో కృష్ణారావు చేసిన ప్రశంస. ఆయనకే సరిగి అతికినట్లు సరిపోతుంది. చిన్ని పువ్వు సొంతం అయినట్లు **'నిరాడంబర వివిక్త నిష్కళంక జీవితం'** కృష్ణారావు సైతం సొంతం చేసుకున్నారు.

తెలుగులో ఎవరికీ తీసిపోని కార్యదక్షుడు నాళం కృష్ణారావు 1881వ సంవత్సరం జనవరి 18వ తేదీన నాళం కామరాజు, లక్ష్మమ్మల చివరి సంతానంగా తూర్పుగోదావరి జిల్లా మండపేట గ్రామంలో జన్మించారు. భాగ్యవంతుల యింట పుట్టినా అధోజగత్సహోదరుల కోసం మనసావాచా కర్మణా పరితపించిన విశిష్ఠ వ్యక్తిత్వం. కృష్ణారావుగారి జీవితసారాన్ని ఒక్క మాటలో చెప్పాలంటే 'మానవసేవ' అని చెప్పాలి. 1911-15 ప్రాంతాల్లో ఆయన నిర్వహించిన తొలి తెలుగు సచిత్రమాస పత్రిక పేరు 'మానవసేవ'. పద్దెనిమిదవ శతాబ్దంలో విలసిల్లిన ఆంధ్ర సామాజిక పునరుజ్జీవనం (సోషల్ రినైజాన్స్) నాళం కృష్ణారావును నిలువెల్లా ఆవహించి ఆయనచేత 'మానవసేవ' చేయించదలచింది. ఆయన పదిహేడో ఏట రాజమండ్రిలో గ్రంథాలయాన్ని స్థాపించడం, స్త్రీ విద్యను వేగతరం చేయడం, బ్రహ్మసమాజ మతస్థుడిగా గురువుగా కీర్తింపబడిన కందుకూరి వీరేశలింగం పంతులుగారి కన్నా ముందే జంధ్యాన్ని పరిత్యజించి అట్టడుగు కులస్థుడికి తన యింట్లో నివాసం ఏర్పరిచారు. ఇతర కులస్థులతో తన పెద్ద కుమారునికి వివాహం జరిపారు. వితంతు వివాహాలు జరిపించారు. క్రియాశీల పాత్ర పోషించడం- ఆయన 'మానవసేవ'లో కొన్ని మాత్రమే! రఘుపతి వేంకటరత్నం, కందుకూరి వీరేశ లింగం పంతులు, ఆశయాలు, వాటి సాధనాలు నాళం కృష్ణారావు గారిలో ప్రతిఫలించాయి. మహాత్ముని బోధనలతో కృష్ణారావుగారి ఇల్లంతా ఖాదీ వస్త్రధారణతో నిండింది. కృష్ణారావుగారి ధర్మపత్ని సుశీలమ్మ గారు తమ విదేశీ వస్త్రాలన్నీ దహనం చేసి నైలుతో వడికిన వస్త్రాలు ధరించారు. మహాత్ముడు రాజమండ్రి వచ్చినప్పుడు ఆయనకు పండ్ల రసం అందించారు.



కృష్ణారావు లాఠీఛార్జి, జైలుజీవితం మరొక పార్శ్వం సాహిత్యం. లేబ్రాయం నుండి జీవితపు తుదిశ్వాస వరకు తేటగీతులలో కావ్యరచనం చేశారు. కృష్ణారావుగారి ఆశలన్నీ భావిభారత పౌరులపైనే ఉండేవి. అందుకే ఆయన కావ్యనాయకుడు పిల్లవాడు. వారికి ఆయా 'గోరుముద్దలు', 'మీగడ తరగలు', 'వెన్నె బదుగలు', 'పాల తరగలు' 'తేనె చినుకలు' తినిపించారు. 'వెన్నెల వెలుగులు', 'విరిదండ', 'దీపావళి' 'పాపాయి' లను అందించారు.

పిల్లలపై చూపే మాధుర్య గుణమే ఆయనవనీ మధురకవియని రాయప్రోలు సుబ్బారావు గారిచే ప్రశంసించింది. తేట తెలుగుకు ఆయన తేటగీతులే చిరునామాలు, క్లుప్తత, శుభ్రత, శ్రావ్యతల మేళవింపునకు అద్దాలు. తన కవిత గురించి, తన తెలుగు గురించి కృష్ణారావు ఇలా ప్రత్యక్షర సత్యం చేశారు:

"అందములు చిందుతీరు తీయములు గల్గిగ ముద్దు గులికెడు
నుడికాయరములు గల్గి లలిత జాతీయములు గల్గి
యలరుచుండు తేటతేనియ యూట మా తెనుగు మాట".

-పసిబిడ్డల కోసం మధుర రసకవితా పానీయం ఒక వంక అందిస్తూనే, మరొకవంక గాంధీ మహాత్ముని సారథ్యంలో తన బ్రతుకు పండిచుకున్నారు.

లలిత లలిత పదాలతో పిల్లల మనసులను చూరగొన్న కృష్ణారావు మంచి భాషావేత్త. పదివేల సామెతలు సేకరించారు. శ్రీకృష్ణరాయ ఆంధ్ర విజ్ఞాన సర్వస్వాన్ని సంకలనం చేసారు. పాండిత్య గరిమతో కందుకూరి వీరేశలింగం పంతులుగారి కుడిభుజమై, ఆయన స్థాపించిన హితకారినీ సమాజానికి, విరేశలింగం పాఠశాలకు జీవితాంతం అధ్యక్షులుగా పనిచేశారు.

బాలసాహిత్య బ్రహ్మగా, తెలుగు బాలబాలికలకు ఆయన ఇచ్చే సందేశాన్ని తాను రచించిన 'జీవన గీతం'లో పొందుపరిచారు.

"ఈ మహా విశ్వరణరంగ భూమియందు
జీవితంబను ప్రస్థాన సీమ నిలిచి
పిరికిపందల రీతిని పరుగులిడక
పోరుగాంచి గెలుపుమా వీరుడవయి"

నాళం కృష్ణారావుగారికి సాహిత్యరంగంలో రావలసిన కీర్తి రాలేదనే విమర్శ సత్యదూరం కాదు. కృష్ణారావుగారి నిరాడంబరత్వం, కీర్తికాంక్షా రాహిత్య ములు కారణం కావచ్చు. ఆయన 'సేవకే ప్రాధాన్యం ఇచ్చిన మహా మనిషి!

'ఎవరి నెఱుగల, ఎవరిచే నెఱుగ బడక
వానివలె నేను జీవింప వాంఛ సేతు,
ఎవ్వరును నాదు మృతికకు యేడ్వకుండ
ఏకతమ్మున కనుమూయ నిచ్చగింతు" అని! ఆయన ఇచ్ఛ 1961 మార్చి 17న నెఱవేరింది.

నాడు ఆంగ్ల సాహిత్యంలోని అనర్ఘపద్య రత్నాలను తెలుగు చేసి, అవి తెలుగువారివే అన్నంత జీవన సంస్కృతిలో మనల్ని సంగమింపచేసారు. తన అనంతరం మానవ సేవ చేయాల్సిందిగా, తన తనయ కళాప్రపూర్ణ ప్రఖ్యాత కవయిత్రి ఊటుకూరి లక్ష్మీ కాంతమ్మ గారిని పురమాయించారు. తాను మాత్రం పసిపిల్లలతో ఆడిపాడి వారిని అలరించడానికి రాజమండ్రి విడిచి దివిజపురికి ప్రయాణమయ్యారు.

(కొలసాని సాంబశివరావు గారి వ్యాససారం)

తంజావూరు సాహితీ మహలు!

'శ్రీవాణీ గిరిజాశ్చిరాయ..'తో మొదలు పెట్టి నన్నయ కవి తెలుగు పద్యాన్ని, హృద్యంగా వినిపించాడు. పక్కనే తిక్కనసోమయాజి నిర్వచనోత్తర రామాయణాన్ని భక్తిగా రాస్తుంటాడు. అల్లసాని పెద్దన 'మనుచరిత్ర' పెద్దగా చదువుతుంటే, రాయలవారు అరమోడ్పు కళ్ళతో ఆలకిస్తుంటారు. అంతలోనే తెనాలి రామకృష్ణుడు 'తాతగారి' రసికత మీద ఏవో చెణుకులు విసురుతాడు. అక్కడున్న వేలాది తాళపత్ర గ్రంథాలూ ప్రాణం పోసుకోవడానికే కారణం. తంజావూరు సరస్వతీ మహలు తెలుగు సాహితీ దర్బారు అనవలసిందే!

వాయువెల్లవారికి నెట్లు స్వాధీనమైయున్నదో
జ్ఞానముననట్లు స్వాధీనము కావలయును
ఉదయమెల్లవారికి నెట్లు సేవ్యమైయున్నదో
జ్ఞానముననట్లు సేవ్యమై యుండవలయును

ఇది చిలకమర్తివారి గ్రంథాలయ సూక్తి.

వివిధ కాలాల్లోని పుస్తకాలు అక్షర జిజ్ఞాసువుల ఆలోచనలకు అక్షరరూపం. తెలుగువారికి అపారమైన సంపదానిలయం. నన్నయ నుంచి ఎంతో మంది కవులు, రచయితలు, పరిశోధకులు, ఆధ్యాత్మిక వేత్తలు అపారమైన అక్షర నిధిని, మనకం దించారు. తరాల నిర్లిప్తతో తెలిసీ చేస్తున్న తప్పిదం. కారణం ఏమైతేనేం, ఆ అమూల్య సంపద చాలా వరకు కాలగర్భంలో కలిసిపోయింది. తాటాకు గ్రంథాలు చెదలుపట్టి పోయాయి. తామ్రపత్రాలు అజ్ఞానుల చేతుల్లోపడి కరిగిపోయాయి. తమిళనాడు తంజావూరు విజ్ఞానబాంధాగారం భద్రం దాచుంచకపోతే ఎంత నష్టం వాటిల్లేదో?

ఆ చదువుల తల్లి చలువపందిరి పేరు తంజావూరు సరస్వతీ మహలు. తెలుగు, సంస్కృత, తమిళ సాహిత్యాలకు సంబంధించి ఎన్నో అరుదైన తాళపత్రాలూ రాతపత్రాలూ సురక్షితంగా ఉన్నాయ్. తమిళులు తంజావూరును 'తంజై' అని పిలుస్తారు. తంజై అంటే ఇతర ప్రాంతా నుంచి వచ్చినవారికి ఆశ్రయమిచ్చే స్థలం. విడిదిల్లువంటిది. ఇతర భాషల సాహిత్యానికి నీడనివ్వడం వల్ల ఆ పేరూ సార్థకమైంది.

'తనువుప్పొంగ సరస్వతీ మహలు సందర్శించి తంజాపురీ మనుజాధీశుల యోల గంబును పరామర్శించి పొమ్ము అంటాడు 'గబ్బిలం'లో జాషువా. సరస్వతీ మహలును సందర్శిస్తే తనువు ఉప్పొంగిపోతుందట. అదీ ఆంధ్ర భాషాభిమానం. తంజా వూరును పాలించిన మహారాష్ట్ర పాలకులు మన తాళపత్ర గ్రంథాల్ని అపురూరంగా భద్రపరిచారు. తెలుగు మాతృభాష కాకున్నా మాతృభావనతో గౌరవించారు. ఆ పాలకులే కనుక పట్టించుకోకపోతే, ఎన్నో విలువైన రచనలు మట్టికొట్టుకుపోయేవి. మనదీ అని సగర్వంగా చెప్పుకోదగ్గ సాహిత్యం చాలా వరకు మరుగైపోయింది.

సరస్వతీ మహలు ఎప్పుడు పుట్టిందో ఎవరూ కచ్చితంగా చెప్పలేకపోతున్నారు. క్రీ.శ. 1122 నాటికే ఉందని మాత్రం స్పష్టమవుతోంది. గ్రంథాలయ భవనాన్ని మాత్రం పదకొండో శతాబ్దంలో నిర్మించారని 'సోమలె' అనే చరిత్రకారుడు అభిప్రాయపడ్డాడు. మరో చరిత్ర కారుడు పద్నాలుగో శతాబ్దంలో నిర్మించారనడానికి ఆధారా లున్నాయి అన్నాడు. ఎన్ని వాదన లున్నా 'సరస్వతీ మహలుకు వెయ్యేళ్లకు మించిన చరిత్ర ఉందన్నది సత్యం.

తంజావూరు సాహితీ వైభవం చోళుల పాలనతో మొదలైంది. ఆ పాలకులు ఆలయాల పక్కనే గ్రంథాలయాలు నిర్మించి, పుస్తకాలను దేవుడితో సరిసమానంగా గౌరవించారు. అందులోనూ మొదటి కులోత్తుంగుని కాలంలో తంజావూరు విద్యలకు నిలయమైంది. కులోత్తుంగ చోళుడు తెలుగు, తమిళ, సంస్కృత భాషల్లో అపారమైన ప్రతిభావ్యుత్పత్తులున్నవాడు. ఇతని కాలంలోనే వివిధ భాషల తాళపత్ర గ్రంథాలను సరస్వతీ మహలులో భద్రపరిచే కార్యక్రమం మొదలుపెట్టారు. నన్నెచోడుని కుమార సంభవాన్ని కూడా అప్పుడే సర్వసతీ మహలుకు తరలించారు. మానవల్లి రామకృష్ణ కవిగారనే మహానుభావుడు పుస్తకాల అరల్లో ఎక్కడో దుమ్ముపట్టిపోయిన ఆ తాళపత్రాల్ని గుర్తించి, పరిష్కరించి, ప్రచురించి పుణ్యంకట్టుకున్నాడు. తెలుగుజాతి యావత్తూ ఆయనకు చేతులెత్తి మొక్కి కృతజ్ఞతలు తెలుపుకోవాలి. ఆ ప్రయత్నమే జరగకపోతే, మనకు కుమార సంభవం అసంభమయ్యేది.

చాళుక్య రాజు రెండో జయసింహునికి 'జయ' సేనాపతి అనే పేరుంది. ఆయన రాసిన 'నృత్య రత్నావళి' అనే నాట్యశాస్త్ర గ్రంథం ఇక్కడే భద్రంగా ఉంది. ఇందులో నాట్యానికి సంబంధించిన 108 కరణాల గురించి సమగ్రంగా వివరించారు. సదాశివ బండారత్నాళ్ రచనల ప్రకారం...తిక్కన సోమయాజి నిర్వచనోత్తర రామాయణాన్ని మూడో చోళరాజేంద్రుని హయాంలో రాశాడు. ఆ తాళపత్రప్రతులు కూడా సరస్వతీ మహలులో ఉన్నాయి. ఒకటా, రెండా, 1535 నాటికే అక్కడ ఎన్నో తెలుగు గ్రంథాలున్నాయి. 'కాళహస్తీశ్వర మాహత్మ్యం', 'ఆంధ్ర మహాభారతం' 'ఆంధ్ర మహా భాగవతం', 'హయలక్షణ విలాసం' 'కిరీటాభిరాం గ్రంథాల జాబితా తెలుగువారి చాంతాడంత ఉన్నది.

నాయకరాజుల కాలంలోనూ తెలుగు సాహిత్యానికి అపారమైన గౌరవాభి మానాలుండడంచే వేలాది తాళపత్రాలు సరస్వతీ మహలుకు తరలివచ్చాయి. ఆ పాలకులు రాయసకాండ్రను నియమించి, శిథిలమైపోతున్న తాళపత్రాలకు నకళ్ళు తీయించారు. ఆ సేవాభాగ్యం సేవప్ప నాయకుడిదే! ఆ తర్వాత వచ్చిన రఘునాథ నాయకుడు అభినవ ఆంధ్రభోజుడనిపించుకున్నాడు. చేమకూర వేంకటకవి మాన్యాలిచ్చినదీ మహానుభావుడీయనే. రామభద్రాంబకు నీడనిచ్చిన కవిపోషకుడూ ఈయనే సాక్షాత్తూ ప్రభువులే కవులైతే కవనానికి రాజవైభోగమే. రఘునాథ నాయకుడు మంచి కవి. ఆయన రచనలు ఇప్పటికీ సరస్వతీ మహలు అద్దాల అరల్లో భద్రంగా ఉన్నాయి.



ఇప్పటికీ కవులు, పండితులు, వివిధ రాజకుటుంబాలవారు, ధార్మిక సంస్థలు తమదగ్గరున్న అమూల్య గ్రంథాల్ని సరస్వతీ మహలుకు కానుకగా ఇస్తుంటారు. ఇక్కడుంటే భద్రంగా ఉంటాయన్న నమ్మకం పరిశోధకులకూ, సాహితీ ప్రియులకూ ఉంది. ఎంతోకొంత ఉపయోగపడతాయన్న ఆలోచన. సిద్ధాంత వ్యాసాలు రాసుకోడానికే పాండిత్యానికి మెరుగులు దిద్దుకోడానికో...రెండూ కాకపోతే, ఒక్కసారైనా ఆ చదువుల గుడిలో కాలుపెట్టాలన్న తపనతోనో సరస్వతీ మహలును సందర్శించే భాషాభిమానులకు లెక్కేలేదు. ఎవరైనా ఆ గ్రంథాలయానికి వెళ్లవచ్చు. రెఫరెన్స్ బుక్స్ విభాగంలో నచ్చిన పుస్తకాలు చదువుకోవచ్చు. ఎలాంటి సభ్యత్వ రుసుమూ లేదు. కాకపోతే ఒక్క షరతు. పుస్తకాలు బయటికి తీసుకురావడానికి వీల్లేదు. గుర్తింపు పొందిన పండితులకు మాత్రం, నామమాత్రపు ధరకే నకలు కాపీలు మైక్రోఫిల్ములూ కొని తెచ్చుకునే వెసులుబాటు ఉంది. బుధవారం లైబ్రరీకి సెలవు. లైబ్రరీ మ్యూజియం మాత్రం ప్రభుత్వం సెలవు రోజులు మినహాయించి ఏడాదంతా తెరిచే ఉంటుంది. తంజావూరు చెన్నైకి దాదాపు మూడువందల యాభై కిలోమీటర్ల దూరంలో ఉంది. బోలెడన్ని బస్సులున్నాయి. రైలు సౌకర్యమూ ఉంది.

పేరుకు తగ్గట్టే దర్బారుహాలు దర్జాగా ఉంటుంది. ఇది నాయకరాజుల కాలంలో నాటక మహలు, మరాఠా పాలకుల హయాంలో సంగీత మహలు సరస్వతీ మహలులోని అనేకానేక తాళపత్ర గ్రంథాల ఆధారంగా ఇక్కడ సంగీత కచేరీలు జరిగేవట. నాట్య ప్రదర్శనలు నిర్వహించేవారట. భాగవతామేళా ప్రదర్శించేవారట. కళలు సరస్వతీ స్వరూపాలుగా పూజలందుకున్న స్వర్ణయుగమది. కళాకారులకు అడుగడుగునా నీరాజనాలే. విజయరాఘవ నాయకుని కాలంలో గ్రంథాలయ భవనాన్ని ఇందిరామందిరమని పిలిచేవారట. ఇక్కడున్న రెండు మంటపాల్లో ఒకదాన్ని చెక్కతోనూ మారోదాన్ని గ్రానైటు రాతితోనూ నిర్మించారు. ఆ వైభోగాన్ని కళ్ళారా చూడాల్సిందే.

మసకబారుతున్న వైభవం

తన దగ్గరున్న అమూల్యమైన రాతప్రతుల్ని శరభోజీ మహారాజుకిస్తే ఆ మహానుభావుడు తృణమోపణమో ఇవ్వకపోతాడా అన్న ఆశతో ఓ పండితుడు దూరదేశాల నుంచి వచ్చాడోసారి. సమయానికి మహారాజు చేతిలో రొక్కం లేదు. గంపెడాశతో వచ్చిన పండితుణ్ని వెనక్కి పంపడానికీ మనసొప్పలేదు. మరో ఆలోచన లేకుండా, మెడలోని వజ్రాల హారాన్ని పండితుడికిచ్చి, ఆ తాటాకు సంపదను అపురూపంగా అందుకున్నాడు శరభోజి. వెలగా వెంకటప్పయ్య ఈ విషయాన్ని అద్భుతంగా వర్ణించారు.

'మనుచరిత్రంబు కల్గిన మనుజచంద్ర
వసుచరిత్రంబు తెలిసికోవచ్చినాడ
అన్నసంబంళమిప్పించి మనుపునన్ను
రమ్యగుణసాంద్ర శరభోజరాజచంద్ర!'

'మనుచరిత్రను సొంతం చేసుకున్న మహాప్రభూ! మీ దగ్గరున్న వసుచరిత్రను కూడా చదవాలని ఇంతదూరం వచ్చాను. కడుపునిండా అన్నంపెట్టి, కాస్త జీతమూ ఇప్పించి ఆదుకోవయ్యా' అనడిగితే పుస్తక ప్రియుడైన ప్రభువు కాదంటాడా?

కానీ ఆ వైభోగం. ఆ ప్రోత్సాహం ఇప్పుడు కనిపించడం లేదు. సరస్వతీ మహలులో తెలుగు వెలుగులు క్రమంగా మసకబారి పోతున్నాయి. కవిపండితులతో కళకళలాడిన తెలుగుభాష విభాగం దాదాపు అనాథగా మారిపోయింది. ఏదైనా సమాచారం కోసం అంతదూరం వెళ్లినా, వివరాలు చెప్పేవారు లేరు. తెలిసినవారూ లేరు. గతంలో సరస్వతీ మహలు తెలుగు విభాగంలో మహామహులు పనిచేశారు. అమూల్యమైన గ్రంథాల్ని కాపాడుకోడానికి తమవంతు కృషి చేశారు. చిక్కుల రాతప్రతుల్ని పరిష్కరించారు. ఆ ఘనతంతా గతమే. ప్రస్తుతం తెలుగు పండితుడి పదవి ఖాళీగా ఉంది. తెలుగు రాతప్రతులు శిథిలావస్థలో ఉన్నాయి. ఎన్టీరామారావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, ఇక్కడున్న తాళపత్రాల్నీ, రాతప్రతుల్నీ ఆంధ్రప్రదేశ్‌కు తరలించి కాపాడుకోవాలని తపించారు. ఆయన చనిపోయాక పట్టించుకునేవారే కరవైపోయారు. ముద్రణకు నోచుకోని ఎన్నో అమూల్యమైన తాళపత్ర గ్రంథాలు ఓ మూలనపడున్నాయి. వాటిని వెలుగులోకి తీసుకురావలసిన బాధ్యత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికుంది. తంజావూరులోని తమిళ విశ్వవిద్యాలయంలో తెలుగుశాఖ అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న డాక్టర్ సిహెచ్. సావిత్రి. ఈ దుస్థితికి కారణం ఎవరు? ఇంతకాలం మన సాహితీ సంపదను భద్రంగా కాపాడిన తమిళసోదరులను తప్పుపట్టడం భావ్యం కాదు. కచ్చితంగా ఆ బాధ్యతమనదే. మనందరిదీ.

(డాక్టర్ ద్వా.నా. శాస్త్రి వ్యాస సారాంశం!)

Compliments from
Sri Krishna Bhat
When you come to
Holy Pilgrimage Centre Tirupati & Tirumala
WOOD SIDE ANNEXE
Opp. to Govindarajulu Temple, 20. E.car Street, Tirupathi.
WOODSIDE
Ring Road, Tirumala. Ph : 517504
HOTEL WOODSIDE
E.Car Street, Tirupathi. Ph : 2284464

Lovely Stay at Holy Tirupathi *The Gateway of Lord Balaji*
HOTEL MAYURA
204, 209, T.P. Area, Tirupati - 517 501 (A.P.)
(Opposite Bus Station)
Phone : 0877-2225925, 2225251, Fax : 0877-2225911
e-mail : mayurahotels@yahoo.co.in, Grams : "MAYURA"

హితం కోరేవాడే నిజమైన హితుడు

కె. మల్లిఖార్జున, బళ్ళారి

సమస్త ప్రాణులకు మేలు చేసేవాడు భగవంతుడితో సమానమవుతాడు. ఆ వ్యక్తి అందరికీ సన్నిహితుడే.

'మంచిని కోరేవాడు నిజమైన బంధువు హితం కోరేవాడు నిజమైన హితుడు. సాన్నిహిత్యం కోరుకునేవాడే నిజమైన సన్నిహితుడు' అని విజ్ఞులు చెబుతారు. హితవచనం పలికి తోటివారికి సహాయ సహకారాలను అందించడం ఉత్తముల లక్షణం, అటువంటి ఉత్తమగుణాలున్న వ్యక్తి అందరికీ ఆత్మీయుడై నిరంతర సేవాగుణం కలిగి ఉంటాడు.

ఎదుటి వ్యక్తి హితాన్ని కోరేవారు సద్భావనలో సమాజాన్ని సుభిక్షం చేస్తారు. మనం కోరకుండానే సూర్యభగవానుడు తన కిరణ స్పర్శ చేత పద్మాలను వికసిపంజేస్తున్నాడు. చంద్రుడు తన ధవళ కాంతులతో కలువలను వికసింపజేసి లోకాన్ని ఆహ్లాదపరుస్తున్నాడు. ఎలాంటి ప్రతిఫలాపేక్ష లేకుండానే మేఘుడు లోకానికి జీవనాధారమైన వర్షపు జల్లులను ఇస్తూ పుడమిని పునీతం చేస్తున్నాడు. మన శరీరంలో పుట్టిన వ్యాధి ప్రమాదకరమైనదే. ఎక్కడో అడవిలో పుట్టినప్పటికీ మన వ్యాధిని పోగొట్టే ఔషధగుణాలున్న మూలిక మనకు ఆప్తబంధువే.

అలాగే సత్పురుషులూ ప్రతీక్షణం పరహితం కోరుతూ ప్రపంచశాంతి కోసం, సుఖం కోసం, సుభిక్షం కోసం పాటుపడతారు. మన హితాన్ని కోరుకునేవాడే సన్నిహితుడని, బంధువని, అలా ఉపయోగపడనివాడు శత్రువుతో సమానమని 'స్మృతి' చెబుతోంది. ఆపదలో ఉన్న దీనుణ్ణి కాపాడేవాడు మాత్రమే నిజమైన సన్నిహితుడని, కష్టాల్లో ఉన్నప్పుడు కూడా వెంటవుండి సహాయం చేసేవాడే నిజమైన బంధువని రామాయణంలో వాల్మీకి మహర్షి వివరిస్తాడు. అందుకే ఆత్మీయుడైనా, బంధువైనా చెడ్డవాడిని విడిచిపెట్టాలి. ఆదరాభిమానాలు ప్రదర్శించి, మన హితం కోరే వ్యక్తి పరాయివాడైనా, అతడినే అత్యంత ఆత్మీయుడిగా భావించాలి.

హితం కోరువాడున్నాడా- యని గోటేటి సందేహం!

ప్రముఖాంధ్రలో పుంఖానుపుంఖంగా నీతిధర్మశాస్త్రాల సారాంశాన్ని సమ్మూలంగా సంక్షిప్తంగా వ్రాస్తున్నాం!

అసలు హితం కోరువాడు స్వతంత్ర భారతదేశంలో ఉన్నాడా- అన్నదే ప్రశ్న. సనాతన ధర్మమొక్కటే సర్వధర్మములను గౌరవిస్తూ, సర్వవిశ్వజనుల క్షేమాన్ని గోరుతుంది. ప్రపంచ దేశాల్లో ధర్మానుష్ఠానికి సనాతన ధర్మం వినా వేఱులేదు. అనేక దేశాలవారు, అనేక మతాలవారు, అనేక భాషల వారు- ఒకరికొకరుగా బ్రతగలిగ్గారు. స్వతంత్రం వచ్చి స్వపాలన యేర్పడిన తరువాత ప్రభుత్వం, రాజకీయ నాయకులు దేశవిచ్ఛిన్నత్వానికీ, జనుల మధ్య విహితత్వానికి కారకులయ్యారు.

జాతీయతను చంపేసారు. ఇప్పుడు కాంగ్రెసువారుగా చెప్పుకుంటున్న వారు గానీ, కమ్యూనిస్టులు గానీ దేశస్వాతంత్ర్యోద్యమంలోనివారు కారు. ఇందిరాగాంధీ స్వయంగా కాంగ్రెసు తలుపులు మూసేశారు. దేశప్రియత్వంగల నాయకులుంటే దేశంలో హితం పెరుగుతుంది. దేశవిక్రయ భావం కల నాయకులున్నప్పుడు హితమూ పెరుగదు, సన్నిహిత్వమూ పెరుగదు.

రాముడితో యుద్ధానికి ముందు సభమధ్యలో సభికులను అడిగితే అప్పుడు కుంభకర్ణుడు "మహారాజా! సీతాపహరణమును ముందు నీవు చేసిన పనిని గురించి మాతో ఆలోచించి వుంటే ఆ పని సర్వోత్తమంగా ఉండేది" అని హితవాక్యం చెబుతాడు. అనంతరం విభీషణుడు "అన్నా! పరస్త్రీలను పట్టిచూడడం, అపకీర్తికరం, ఆయుక్షీణం, సంపద్వినాశకరం, పాపానికి మరోరూపం అంతకన్నా మరణమైనది మరొకటి లేదు, సీతా మాతను విడిచిపెట్టు, తృప్తిని, కీర్తిని పెంచే ధర్మాన్ని సేవించు. నా మాటవిని దశరథ పుత్రుడైన శ్రీరామచంద్రునికి సీతను తిరిగి ఇచ్చివేయి. అందరం పుత్రులతో బంధువులతో సుఖంగా జీవించుదాం" అని హితవచనాలు పలికాడు. ఇలాంటి వెన్నో విద్యార్థుల పాఠ్యాంశాలుగా ఉండేవి. ప్రప్రథమ కేంద్ర విద్యామంత్రి మౌలానా అబ్దుల్ కలామ్ ఆజాద్ భారతీయతను విద్యావిధానంలో ప్రవేశపెట్టారు.

మనకు ఏ పనులు బాధకలిగిస్తాయో అలాంటి పనుల్ని ఇతరుల విషయంలో చేయరాదని, మహాభారతం హితం పలికింది. సకలజీవులను హింసించరాదని, అసత్యం పలకరాదనీ, దొంగతనం చేయరాదనీ, హితంకాని దాన్ని పలకరాదని పురాణాల్లో ప్రబోధించడం చూస్తుంటాం.

నిజానికి మనకు అత్యంత సన్నిహితుడు ఆపరమాత్ముడే. పూలదండలో దారం పూవులకు లోపలే ఉంటుంది. బయట ఉండదు. కానీ భగవతత్త్వం ఈ చరచరా జగత్తులో లోపలా బయటా వ్యాపించి ఉంటుంది. అందుకే సన్నిహితుడైన ఆ భగవంతుడి అనుగ్రహం పొందాలంటే మనం అందరికీ సన్నిహితుడిగా మారాలి. ఈ లోకమంతా మనదేనని భావించాలి. ఎలాంటి తారతమ్యాలు చూపించకుండా సేవలను అందించాలి. అప్పుడే ఆ పరమాత్ముడు మనకు అందుతాడు. కనిపిస్తాడు. మనం చేసే మంచి కార్యాలకు ప్రేరణ, ఉత్సాహం కలిగిస్తాడు. సహాయ సహకారాలు అందిస్తాడు. నిస్వార్థమైన మన కార్యాలకు విజయాలను ప్రసాదిస్తాడు. ●



గోవుని పూజించనివారికి గోష్పాదమంత పుణ్యం కూడా దక్కదు!

భారతదేశం పాప కలుషితం కావడానికి గోవులను నిరాదరించడమే! వృద్ధ గోవులను కబేళాలకు పంపి వధించడం, గోమాంస భక్షకులుండడం మహా దారుణం. నాగుపాముల్నీ, క్రూర జంతువులన్నీ విడిచిపెట్టేవారు సాధు జంతువు గోవును చంపడం చోద్యం. నిజానికి జాతీయ జంతువుగా గోవును పేర్కోవాలి. గోవులోనే సకల దేవతలున్నారన్నది భారతీయుల విశ్వాసం. ఇప్పటికైనా గ్రహించండి. గోవుని పూజించండి.



ఆంధ్రులు నష్టపోతూనే ఉన్నారు!

ఆంధ్రుల హృదయాలు తూట్లుపడి ఎన్నోవిధాలు నష్టపడినా, ఎప్పటికప్పుడు సమాధానపడుతూనే వచ్చారు. భాషా రాష్ట్రం ఏర్పాటుతో తమ కన్నును తామె పొడుచుకున్నవారెవరయా– అంటే ఠక్కున వచ్చే సమాధానం తెలుగువారు. 1954 అక్టోబర్ 1న కట్టుబట్టలతో కర్నూలుకు వెళ్ళిపోయారు. ప్రాణాహుతి చేసుకున్న పొట్టిశ్రీరాములుగారి మాట, ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు అంతరంగ కోరికా నెరవేర్చలేదు– అంటే చెన్నయ్‌ను వీడి, చెంబూ, చేంతాడులేకుండా వెళ్ళడమే తెలుగువారు చేసుకున్న అపరాధము. సీమాంధ్ర తెలంగాణాలు విడివడినా అవి అవిభాజ్యపు కవలలే! శరీరాల్ను విడదీసినప్పటికినీ ఆత్మానుబంధాన్ని విడదీయలేరు. సగోత్రికుల వివాహ విచ్ఛేద బంధంలానే చూచుకోవాలి!

అయితే రాష్ట్ర ఏర్పాటును అక్టోబర్ 1 అనిగానీ, నవంబరు 1 అనిగానీ, ఓ గుర్తును పెట్టుకోలేము. జూన్ 2న తెలంగాణా ఏర్పడింది. జూన్ 8న సీమాంధ్ర ఏర్పడింది. సీమాంధ్రను ఆంధ్రప్రదేశ్ అంటున్నారు. తెలంగాణా మాగాణ్యం కవులకు వాగ్గేయకారులకు ప్రసిద్ధి అయినట్లుగానే, ఆంధ్రప్రదేశ్ కవులకూ, కళాకారులకూ ప్రసిద్ధి. జీవనదులైన కృష్ణా, గోదావరి నదులు రెండు తెలుగు ప్రాంతాల్లోనూ ప్రవహిస్తున్నాయ్. భద్రాచల రామచంద్రమూర్తి తెలంగాణాలో ఉండి వాగ్గేయకారుడైన రామదాసు (కంచెర్ల గోపన్న) ఉనికియైతే, కౌసల్యా సుప్రజారాముడైన శ్రీ వేంకటేశ్వరుడు ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నాడు. పదకవితా మహుడు, వాగ్గేయకారుడైన అన్నమాచార్యుడు తిరుపతిలో ప్రసిద్ధికన్నాడు. శివక్షేత్రాలు ఇరు రాష్ట్రాల్లోనూ ఉన్నాయ్. ఏఁవి లోటున్నది.

రెండు చేతులు కలిస్తేనే వందనం సమర్పించగలం– వందనం సమర్పించే చేతులతో వందేమాతరం అందాం! ఏ రాష్ట్ర మాతయినా భారతమాత బిడ్డలేన్న భావం కలుగాలి. భావయామి రఘురామం భజే! ●

శ్రీశ్రీ 'నవకవిత'కు పేరడీ

1

ఆనందం అంబరమైతే
అనురాగం సంభరమైతే
అనురాగం రెక్కలు చూస్తాం
ఆనందం ముక్కలు చేస్తాం
C, a, t – కేటువి నీవై
R, a, t – రేటుని నేనై
రాతగ్గ కవిత్వం నీవై
పోతగ్గ ప్రభుత్వం నేనై
ఎగ్మూరు స్టేషను నీవై
నోరులేని ముక్కను నేనై
కాలానికి ఆక్సిజన్ యిచ్చాం
ఏలాగో తగలడి చచ్చాం

2

పిక్‌ఫోర్డువి నీవే ఐతే
రాక్ ఫెల్లర్ నేనే ఐతే
నీ తల్లో దవనం తుంచీ
నాతల్లో నరకం పెంచీ
శాంథోమ్ శిఖరం నీవై
ఆంథోనీ ఈడెన్ నేనై
గుడిలోపల దేవివి నీవై
మడికట్టిన పూజారిని నేనై
నీ కంకణ సౌభాగ్యంలో
నా జీవన దౌర్భాగ్యంలో
గది తలుపుకు గడియే వేద్దాం
పదిలంగా ముసుగేశేద్దాం.

3

నా లోపలి నీవై మనమై
నీ లోపలి ఊరే నేనై
నీ పగలిన చిలాయి చుక్కే
నా రగిలిన కొబ్బరి ముక్కే
అచ్చాడీ చేతివి నీవై
పిచ్చాడి ప్రలాపం నేనై..
వడపప్పు కొబ్బరి నీవై–
తడికల గది కవితను నేనై–
ఘనా– జట పనసపు నీవే
వటా వటా వాగుడు నేనై..
అన్నానికి ఆర్తివి నీవై–
కన్నంలో తేలును నేనై,
తాడు తెగిన పతంగివి నీవై
జోడులేని విహంగం నేనై
వ్యసనానికి హసనం తెద్దాం.
హసనానికి మసనం చూద్దాం.

(శ్రీrangam శ్రీnivasarao తన గేయాల్లో ముఖ్యంగా అద్వైతం అనే గేయంలో చూపిన మార్గానికి కృతజ్ఞతతో– తజ్ఞతతో' అని రచయితే రాసిపెట్టారు. శ్రీశ్రీ అద్వైతం ఇంగ్లీషు కవి స్విన్‌బర్న్ 'A Match'కు అనుసరణే)

కృష్ణాపత్రిక, ఆగస్టు 1939

వశీకరణ కవచం
ధర రూ. 1000/- మాత్రమే
Vasikarna Kavacham

ఇంట్లో పిల్లలు మీ మాట వినడంలేదు. మాటకు మాట సమాధానం ఇస్తున్నారు. తల్లితండ్రులంటే భయభక్తులు వుండటంలేదు. ఏం చేయాలి? భార్య భర్తమాట వినదు, భర్త భార్య మాట వినడు.. ఏం చేయాలి? ప్రేమికుల్లో ఒకరిమాటకు మరొకరు విలువ ఇవ్వడంలేదు.. ఏంచేయాలి? ఆఫీసులో మీ పై అధికారి మీ సహనాన్ని పరీక్షిస్తున్నారు. వారి మెప్పు పొందాలంటే ఏం చేయాలి. డబ్బు తీసుకున్న బాకీదార్లు అనుకున్న సమయానికి తిరిగి చెల్లించడం లేదు.. ఏం చేయాలి? విద్యార్థులకు చదివినది గుర్తుండటంలేదు.. ఏం చేయాలి? అవివాహితులకు వివాహయోగం త్వరగా కలగటంలేదు.. ఏం చేయాలి? వీటన్నిటికీ ఒకే సమాధానం వశీకరణ కవచ ధారణ. డా॥ చల్లా జయదేవానంద శాస్త్రి

పై పవిత్ర సామగ్రి కావల్సినవారు మాకు ఫోన్ చేసి మీ అడ్రస్ తెలియజేస్తే, పూజ చేసి, పోస్టల్ ఖర్చులు మేమే భరించి వి.పి.పోస్ట్ ద్వారా పంపగలం. మీరు పోస్ట్ మ్యాన్‌కు పైన తెలిపిన అమౌంట్ మాత్రం కట్టి ప్యాకెట్ తీసుకోవచ్చు.

Estd. 1975 PAVITHRA SAAMAGRI PARISODHANA NILAYAM BAKTHITODAY
:09840259871, 04424837505
BAKTHITODAY PAVITHRA SAAMAGRI PARISODHANA NILAYAM
Balabharathi Nilayam, Post Box No. 2645, New No. 49
Rangarajapuram Main Road, Kodambakkam, Chennai - 600024
www.bakthitoday.blogspot.com ; www.indiamart.com/bakthitoday-pavithra

We Provide your comfortable Stay and Tasty Food Hospitality

b-d

Bhimas Deluxe Hotel
(PROPRIETORS BHIMAS HOTELS LIMITED)
34-38, G.Car Street (Near Railway Station),
TIRUPATI - 517 501 (A.P.)
Phone : 0877-2225521, 6669199, Fax : 2225471
Website : www.bhimasdeluxehotels.com
E-mail : bhimasdeluxe@rediffmail.com

మహానటుడు ముదిగొండ లింగమూర్తి



'వెంకన్న కాపురం' నాటకం రిహార్సల్సు వారి డాబాయింటిపై నున్న పాకలో చేస్తున్న సమయంలో లింగమూర్తిగారిని కలిసాను. అటు తరువాత ఆయన డా॥ గాలి బాలసుందరరావుగారి చికిత్సాలయానికి (స్నేహంగా సుమండీ) వస్తూండేవారు. మహానటుడు చిత్తూరు వి. నాగయ్య లింగమూర్తిగార్లు పరస్పరం బావా బావా అని ప్రేమగా పిలుచుకునేవారు. అయితే లింగమూర్తికి ఒకరి దగ్గరకు వెళ్ళి వేషాలడిగే అలవాటు లేదు. ఆయన వద్దకే వచ్చి పలానా పాత్ర ఉందని వచ్చి చెప్పినవారి చిత్రాల్లోనే నటించారు.

కొంతకాలం చిత్రాలు లేనపుడు కూడా ఆయన బాధపడలేదు. వ్యక్తి గౌరవానికి భంగం కలిగేట్టెపుడూ ఆయన ప్రయత్నించలేదు.

నన్నెంతో అభిమానించిన సౌహృదయుడు. నా పుట్టిన రోజులకు నాయింటికి వచ్చిన ఆశీర్వదించిన సంస్కారి.

కాసు కోసం గాకుండా వాసిగల పాత్రలనే ఆయన ధరించేవారు. ధరించినా పాత్రను లింగమూర్తి ధరించి పోషించలేనట్టుగా నటించేవారు. వారు వాహినీవారి 'సుమంగళి'లో భానుమతి తండ్రిగా నటించిన ఆ పల్లెటూరి బైతు పాత్ర నా స్మృతిపథంలో నిలిచిపోయింది. సీయస్సార్ తక్క ఏ ఒక్కరూ ధరించలేరన్న శకుని పాత్రను అద్భుతంగా నటించారు. 'మహాకవి కాళిదాసు'లో రాజకుమారి తండ్రి మహారాజుగా నటించిన పాత్ర, 'యోగివేమన' (వాహినీ చిత్రం) అభిరాముని పాత్ర-యిలా ఎన్నెని చెప్పను.

లింగమూర్తిగారు తెనాలి వాస్తవ్యుడే. సుప్రసిద్ధ నటులు గోవిందరాజుల సుబ్బారావూ, మాధవపెద్ది వెంకట్రామయ్యగార్లతో కలిసి ఎన్నో నాటకాల్లో నటించారు. నాటక రచయితగా ఆయన రచించిన వెంకన్న కాపురం, పెళ్ళి చూపులు నాటకాలెన్నో ప్రదర్శనలు జరిగాయ్. 1937 వ సం॥ములోనే 'భక్త తుకారం' చిత్రంలో నటించారు. వాహినీ సంస్థతో లింగమూర్తిగారికి మంచి అనుబంధం ఉన్నది.

1908 అక్టోబర్ 10 న తెనాలిలో జన్మించారు. 1980 జనవరి 24న కాలధర్మం చెందారు. మద్రాసు వచ్చినప్పట్నుంచీ మద్రాసే ఆయన నివాసస్థలం. ఆయన మద్రాసును విడిచిపెట్టి యెక్కడకూ వెళ్ళలేదు. సినిమా నటుడు చంద్రమోహన్‌ను పరిచయం చేసిందీ ఆయనే! నాటకాభిమానీ, సినిమా ప్రముఖుల వైద్యుడైన డా॥ బాలసుందరరావుగారి కుమార్తె జలంధరతో వివాహం జరగడానికి కారణమూ లింగమూర్తిగారే!

ఆయన సినిమా పాత్రల్లో ఎంతగా లీనమై నటించేవారో నిజజీవితంలో సాంప్రదాయానికీ, ఆధ్యాత్మిక జీవితానికీ అంతే ప్రాధాన్యత యిచ్చేవారు. ఆయన సతీమణి దుర్గవర్ధనమ్మ పోయిన తరువాత సన్యాసాశ్రమం స్వీకరించారు.

ఇంతటి మహోన్నత వ్యక్తి మరల జన్మించరు. ●

భౌగోళికంగా ధర్మవరం 'పట్టు' చీరలకు పట్టు సాధించారు



కరువు జిల్లాలో ఒకటిగా గుర్తింపు పొందిన అనంతపురం జిల్లాకు ఇటీవల మరో గుర్తింపు దక్కింది. అయితే, ఇది కరువు కాటకాలకు సంబంధించినది కాదు. చేనేత కార్మికులకు చల్లని కబురిచ్చే గుర్తింపు. జిల్లాలోని ధర్మవరంలో తయారయ్యే పట్టు చీరలు, పావడాలకు భౌగోళిక గుర్తింపు లభించింది. దీంతో ఇప్పటికే ఈ గుర్తింపు పొందిన ఉప్పాడ, వెంకటగిరి చీరల సరసన ధర్మవరం చీరలు, పావడాలు కూడా చేరాయి. చెన్నై నగరంలోని భౌగోళిక గుర్తింపుతో ధర్మవరం చీరల ఖ్యాతి అంత ర్జాతీయ స్థాయికి చేరుకుంటుంది, చేనేత కార్మికులకు ఉపాధి అవకాశాలు అధికమవుతాయని కలెక్టర్ పేర్కొన్నారు. ఏదైనా ఒక వస్తువుకు, అంశానికి ఉండే విశిష్టత, చరిత్ర, ప్రాంతీయ ప్రాముఖ్యతల ఆధారంగా భౌగోళిక గుర్తింపునిస్తారు. భౌగోళిక గుర్తింపు అనేది ప్రత్యేకతకు చిహ్నం.

వివిధ వస్తువులకు భౌగోళిక గుర్తింపు నిచ్చే ప్రక్రియ ఇరవయ్యో శతాబ్దం ప్రారంభంలో ఫ్రాన్స్ దేశంలో ఆరంభమైంది. భారత పార్లమెంట్ 1999 డిసెంబర్‌లో వస్తువుల భౌగోళిక గుర్తింపు (రిజిస్ట్రేషన్ అండ్ ప్రొటెక్షన్) చట్టం చేసింది. భౌగోళిక గుర్తింపు కోసం తయారీదారులు, సంస్థలు ఎవరైనా దరఖాస్తు చేయవచ్చు. ఒకసారి గుర్తింపు లభించాక అది పదేళ్ళ వరకూ ఉంటుంది. భౌగోళిక గుర్తింపు ఆ ప్రాంత తయారీదారుల సొత్తవుతుంది. భౌగోళిక గుర్తింపు వచ్చినవాటికి ప్రభుత్వం చట్టపరమైన రక్షణను కల్పిస్తుంది. ఆ పేరును ఎవరైనా వాడుకుంటే శిక్షార్హులవుతారు. గుర్తింపు రక్షణవల్ల వస్తువుల ఉత్పత్తి పెరిగి, తయారీదారులకు మంచి లాభాలు వస్తాయి. ఇది ఆంధ్ర సాధించిన అపూర్వ విషయం. ●

తెలుగు కథకొక అంతర్జాతీయ ఖ్యాతి తెచ్చిన

పాలగుమ్మి పద్మరాజు

మా పినతల్లిగారి అబ్బాయి కీ॥శే గన్నవరపు జగన్నాధరావు భీమవరంలోని డబ్ల్యు.జి.బి. కాలేజీలో చదువుకునేవాడు. వాడికి కెమిస్ట్రీ లెక్చరరుగా పాలగుమ్మి పద్మరాజు పనిచేయడం నాకు బాగా తెలుసు. అప్పటికాయన కథారచయితగా పేరొందిన గుర్తు లేదు. 'గాలివాన' అనే ఓ కథ ఆయన్ను అమాంతం మద్రాసు సినిమారంగానికి నెట్టేసింది. దేవులపల్లి కృష్ణశాస్త్రి గారి అనుబంధం, ఆయన ప్రతిభ ఆయన్ను వాహినీ ప్రొడక్షన్సు వారి కథారచనా విభాగంలో ఒకటి చేసింది. అక్కణ్ణుంచీ అప్రతిహతంగా కథా, మాటల రచయితగా సాగిపోయింది. ఆయన విశ్వవిఖ్యాతి నొందుతారనీ, తెలుగు కథ (గాలివాన) కొక విశిష్టత తెస్తారని ఎవరూ ఊహించలేదు.

చలనచిత్ర కథా రచయితగా, దర్శకుడిగా తనకంటూ పద్మరాజు ప్రత్యేకస్థానం ఏర్పరచుకున్నారు. పశ్చిమగోదావరి జిల్లాలోని తిరుపతిపురంలో జూన్ 24, 1915న పుట్టారు. బి.ఎస్.సి. వరకూ రాజమండ్రి, ఎంఎస్‌సి కాశీ విద్యాలయంలో చదువుకున్నారు. ఆయన 23వ యేట రాసిన తొలి కథ 'సుబ్బి' భారతి పత్రికలో ప్రచురింపబడింది. దీన్నే ఆంగ్లంలోకి అనువదించిన 'త్రివేణి' పత్రిక ప్రచురించినప్పటి నుండి రచయితగా ఆయన రచనా ప్రస్థానం మొదలయ్యింది.

1939లోలో కాకినాడ కాలేజీలో డిమాన్‌స్ట్రేటర్‌గా, ఆ తర్వాత లెక్చరర్‌గా, భీమవరం కాలేజి కెమిస్ట్రీ శాఖకు అధిపతిగా పనిచేశారు. కాకినాడ కాలేజీలో పనిచేస్తున్నప్పుడు అక్కడున్న లైబ్రరీ పద్మరాజు సాహిత్య ప్రీతికి దోహదపడింది. దేవులపల్లి కృష్ణశాస్త్రి కూడా అదే కాలేజీలో పనిచేస్తుండేవారు. వీరిద్దరి పరిచయం స్నేహంగా మారింది.

రేడియో నాటకాలు, ప్రసంగాల కోసం పద్మరాజు తరచు మద్రాసు వెడుతుండేవారు. 'పట్నవాసం' అనే సీరియల్ నాటకం రేడియోలో ఆరునెలలపాటు వారం వారం ప్రసారమయి ఎంతోమందిని ఆకట్టుకుంది. ఇందులో ముఖ్య పాత్ర 'షావుకారు' జానకి పోషించారు.

1948లో విజయా అధినేతలలో ఒకరయిన చక్రపాణితో పద్మరాజుకు పరిచయంకాగా చక్రపాణి సారథ్యంలో వచ్చే 'ఆంధ్రజ్యోతి'లో కథలు రాసేవారు. ఆయన రాసిన 'పడవ ప్రయాణం' కథ భారతీయ భాషలతోపాటు ఆంగ్ల, జర్మనీ, ఫ్రెంచి, రష్యన్ భాషలలోకి అనువదింపబడింది. 1952లో రాసిన 'గాలివాన' కథ ప్రపంచసాహిత్యంలో కథకుడిగా పద్మరాజుకు విశిష్ట స్థానం కల్పించింది. న్యూయార్క్ హెరాల్డ్ ట్రిబ్యూన్ పత్రిక ప్రపంచ వ్యాప్తంగా జరిపిన కథల పోటీలో 'గాలివాన'కు ద్వితీయ బహుమతి. (ఆ రోజులలోనే వెయ్యి డాలర్లు) వచ్చింది. 22 ప్రపంచ భాషలకు సంబంధించి జరిగిన ఈ పోటీలో విజయం సాధించి కథకుడిగా తన కథా బలిమిని పద్మరాజు చాటుకున్నారు.

చిత్రరంగ ప్రవేశం

సినిమా టెక్నిక్ మీద ఆసక్తి ఉండేది. పుడోవ్‌కిన్, ఐసెన్‌స్టీన్‌లు రాసిన పుస్తకాలు చదివి, సినిమా గురించి 'భారతి'లో కొన్ని విమర్శనాత్మక వ్యాసాలు రాశారు. కథ చెప్పడంలో నాటకం రాయడంలో గల ప్రతిభను దర్శక నిర్మాత బి.ఎన్. రెడ్డి గ్రహించారు. సినిమా కోసం ఒక ఇవ్వమని అడిగారు. అలా 1952లో చిత్రపరిశ్రమలోకి వాహినీ సంస్థ సంబంధం ఏర్పడటంతో అడుగుపెట్టారు. బి.ఎన్. దర్శకత్వంలో వచ్చిన 'బంగారు పాప' పద్మరాజు తొలిచిత్రం. 'బంగారు పాప' చిత్ర కథకు ఆధారం 'గాలివాన' కథేనని గోటేటి వారి అభిప్రాయం. తర్వాత వచ్చిన 'భాగ్యరేఖ', 'రంగుల రాట్నం' చిత్ర కథలు అప్పట్లో చర్చించినవే. రెండేళ్ళు సెలవుపెట్టి మద్రాసు వచ్చిన పద్మరాజు 'బంగారు పాప' చిత్రంతో చలనచిత్ర పరిశ్రమలోనే స్థిరపడిపోయారు.

ఆ తర్వాత 'భాగ్యరేఖ' 'భక్తశబరి' 'రంగుల రాట్నం', 'భక్తకుచేల', 'గ్రామదేవతలు', 'సుఖదుఃఖాలు', 'బంగారు పంజరం', 'చుట్టరికాలు', 'పాడవోయి భారతీయుడా', శ్రీరాజరాజేశ్వరీ విలాస్ కాఫీ క్లబ్ తదితర చిత్రాలకు పద్మరాజు రచన చేశారు. బి.ఎన్. దర్శకత్వంలో విజయా సంస్థ నిర్మించ తలపెట్టిన 'లవకుశ' చిత్రం కోసం పద్మరాజు స్క్రిప్ట్ తయారు చేశారు. అయితే ప్రాజెక్ట్ ఆ ప్రారంభం కాలేదు.

రాజమండ్రిలో పద్మరాజు సహాధ్యాయుడైన సరిదే భావనారాయణ చిత్ర నిర్మాణం చేపట్టినప్పుడు ఆయన కోరికపై 'గోపాలుడు– భూపాలుడు', 'పాల మనసులు', 'సర్కార్ ఎక్స్‌ప్రెస్', 'దేవుడిచ్చిన భర్త', 'మా నాన్న నిర్దోషి' చిత్రాలకు రచన చేశారు. అలాగే భావనారాయణ కన్నడంలో నిర్మించిన 'సింహస్వప్నం' చిత్రానికి ఆయన స్క్రీన్‌ప్లే రాశారు. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడెమీ అవార్డ్ పొందిన పద్మరాజు నవల 'నల్లరేగడి' ఆధారంగానే కృష్ణ, జయప్రద నటించిన 'మనవూరి కథ' చిత్రంగా రూపుదిద్దుకుంది.

పద్మరాజు రెండు చిత్రాలకు దర్శకత్వం వహించారు. 'బికారి రాముడు', 'దేవుడిచ్చిన భర్త'. ఈ చిత్రాలు విజయవంతం కాలేదు. అలాగే రంగస్థల సినీ నటుడు నాగభూషణం కోసం రెండు నాటకాలలో ఒకటయిన 'రక్తకన్నీరు' ప్రేక్షకులను ఎంతో ఆకట్టుకుంది. తమిళంలోని 'రక్తకన్నీరు' నాటకమే ఆధారం. తమిళంలోని ఎం.ఆర్. రాధా పాత్రను నాగభూషణమెంతో చక్కగా నటించారు. ఇందులో పద్మరాజు డైలాగులు బాగా ప్రాచుర్యం అయ్యాయి. మరో నాటకం 'బికారి రాముడు' సినిమాగా రూపుదిద్దుకుంది.

దాదాపు మూడు దశాబ్దాల పాటు రచయితగా చిత్రపరిశ్రమతో మూడు తరాల దర్శకులతో ఆయన అనుబంధం కొనసాగింది. అందరితోనూ చక్కని సంబంధ బాంధవ్యాలు ఏర్పరచుకున్నారు. ప్రముఖ దర్శకుడు దాసరి నారాయణరావుకు పద్మరాజు అంటే ఎంతో గౌరవం.

తన జీవితాన్నంతా సాహిత్యానికే అంకితం చేసిన పద్మరాజు ఫిబ్రవరి 17, 1983న తుదిశ్వాస విడిచారు. డాక్యుమెంటరీ పోటీలకు ఆకాశవాణి న్యాయనిర్ణేతగా వ్యవహరించడం కోసం ఢిల్లీ వెళ్లిన పద్మరాజుకి జీవన యాత్రలో అదే చివరి రోజయింది. డాక్టర్ సి. నారాయణరెడ్డి అన్నట్టు 'గాలివాన' ఉన్నన్నాళ్లూ పద్మరాజు పేరు సాహితీరంగంలో అజరామరంగానే ఉంటుందన్నది వాస్తవం. ●

శ్రీనివాసుడు ధనికుల దేవుడా!



ఏడుకొండల శ్రీనివాసుని దుర్భరమై పోతూన్నది. 48 గంటలు, 24 గంటలు, 12 గంటలు కనీసపక్షం 6 గంటలు నిలబడిపోతున్నారంటే మలమూత్ర విసర్జనెలా తట్టుకుంటున్నారు? ఉపాహార భోజనములు లేకుండా ఎలా ఉంటున్నారు. 50 వేలమంది, 70 వేల మందికి దర్శనమెలా చేసుకుంటున్నారు! వృద్ధ, వికలాంగుల క్యూలో మహద్వారం నుంచీ వారెలా తోపిడీ తట్టుకుంటున్నారు. వి.ఐ.పి. లెలా దర్శనం చేసుకుని వస్తున్నారు. తిరుమల దేవుని మహిమ తెలియగ వశమా అన్న వివరాలకు పి.వి.ఆర్.కె. ప్రసాద్‌గారి వ్యాసం చదువుదాము.

ఈ తిరుమల యాత్రచేసే సామాన్య భక్తులకి తరచుగా కొండమీద కనిపించే దృశ్యం "వి.ఐ.పి. వచ్చారు. అందుకే క్యూ కదలడం లేదు"

పక్కనున్నవాళ్లు చెబుతారు– 'కింగ్‌ఫిషర్' విజయ్‌మాల్యా వచ్చారనో, ఐశ్వర్యారాయ్, అభిషేక్ బచ్చన్ వచ్చారనో, రజనీకాంత్ గుళ్లోనే ఉన్నాడనో, సచిన్ టెండూల్కర్ కోసం క్యూ నిలిపేశారనో, అంబానీ కుటుంబం అభిషేకం చేసుకుంటున్నదనో...! ఇంకెవరో రాజకీయ ప్రముఖుడొచ్చాడనో, ఇది విని క్యూలో ఉన్న భక్తులందరికీ ఆవేదన, ఆగ్రహం పెల్లుబుకుతుంటాయి.

అక్కడ్నుంచి "దేవుడు కూడా డబ్బు గలవాళ్లనే ముందు చూస్తాడు." అని ఒకడు, "కాదు కాదు, దేవుణ్ణి ఇలా డబ్బుగలవాళ్ళకి, అధికారం ఉన్నవాళ్ళకి అప్పగించేసి దేవస్థానం వాళ్లు (పాపం) సంపాదించుకుంటున్నారు" అని మరొకళ్ళు... ఇలా పుంఖానుపుంఖాలుగా వ్యాఖ్యానాలు చేస్తుంటారు. ఆ క్షణంలో– గంటల తరబడి క్యూలో నిరీక్షిస్తున్నవాళ్లకి ఈ వ్యాఖ్యానాలు 'నిజమే' అనిపించవచ్చు.

నిజం ఏమిటి? శ్రీనివాసుడు డబ్బు, పలుకుబడి గలవారినే ఎక్కువ అనుగ్రహిస్తాడా? తన విగ్రహం ఎదురుగా ఎవరు ఎక్కువసేపు కూర్చొని, నిల్చొని తనకేసి చూసి కన్నీళ్ళు కారుస్తారో వాళ్ల పాపాల్ని తుడిచేసి, మోక్షాన్ని ప్రసాదిస్తాడా?

భగవంతుడికి 'సమ' అని పేరు. అందరినీ సమంగా చూసేవాడు. కనుక 'సమ'అని పేరు. ధనికుడా, పేదవాడా, బ్రాహ్మణుడా, ఛండాలుడా, అధికారం కలవాడా, సామాన్యుడా అన్న భావన ఆయనకు లేదు. ఆయనకు కావల్సింది భక్తి.

ఎవరు ఎంత భక్తిచేస్తే అంత అనుగ్రహం చేస్తాడు. నీవు ఎంత ఆయనకు సమర్పణ చేసావన్నది ఆయనకు లెక్కకాదు. నీవిచ్చినది తృణమో, పణమో ఎంత భక్తితో ఇచ్చావన్నది ముఖ్యం.

మరి ధనికులదేవుడని పేరెందుకు వచ్చింది?... చెప్పేవారు చాలా కారణాలు చెప్తారు.

19వ శతాబ్దపు చరిత్ర కూడా ఇలాంటి భావం ప్రచారంలోకి రావటానికి కారణమైంది. పూర్వకాలంలో రాజులు, మంత్రులు, ఇతర ముఖ్యులు తిరుమల ఆలయానికి దర్శనానికి బయల్దేరేముందు తమ ప్రతినిధుల్ని అన్ని ఏర్పాట్లు చేయడానికి తిరుపతి, తిరుమల పంపేవారట. వారికి వసతి, భోజనం, దర్శనం, గౌరవ మర్యాదలు, వారివారి హోదాకు తగ్గట్టు, వారు నివేదించబోయే కానుకలకు తగ్గట్లు ఆలయ అధికారులు ఏర్పాట్లు చేసేవారట.

రెంటర్లు, అమల్దార్ల కాలంలో సరేసరి, వారి ఆశయమే వీలైనంత సొమ్ము సంపాదించడం కదా?

అందుకే కొంతమంది ఆలయసిబ్బంది కొండకిందనుండే, యాత్రికుల గుంపులలో కలసిపోయి, ఎవరు గొప్పవారో, ఎవరు ధనికులో, ఎవరు ఆలయంలో ఎక్కువ సొమ్ము ఖర్చుచేయగల సమర్థులో–

ఎవరు మొక్కులు తీర్చుకోవడానికి పెద్దపెద్ద ముడుపులు (ధనం నగల)తో వస్తున్నారో ఆరా తీసి, ముందుగానే ఆలయ అధికారులకు సమాచారం అందేట్లుచూసి, వారికి సకలమర్యాదలు, వారి హోదాకు తగ్గట్లు ఏర్పాట్లు చేసేవారు.

కంపెనీవారి ప్రత్యక్షపాలన సమయంలో కూడా ఈ పద్ధతులు కొనసాగేవని 'ఏషియాటిక్ జర్నల్' అనే పత్రికలో ఆనాడు (మే–ఆగస్టు 1831) రచించి, ముద్రించబడిన వ్యాసంలో తెలుస్తోంది. కంపెనీ బ్రిటీషు అధికారి (జిల్లా కలెక్టరు) రాసిన వ్యాసంలో "దేశం నలుమూలల నుండి, రాజులూ, సామంతులూ, ధనికులూ, పేదలూ ఈ ఆలయానికి వస్తారు. రాజులు తాము రాలేకపోతే, వారి వకీళ్ళను ముడుపులిచ్చి పంపుతారు. వారి ప్రతినిధులను, వారి కానుకలు ఆలయంలో స్వామికి నివేదించడానికి పంపేవారు. వీరేకాక, చుట్టాల ద్వారా, స్నేహితుల ద్వారా కూడా కానుకలు పంపే సంప్రదాయం ఉంది. గోసాయిల ద్వారా పంపే సంప్రదాయం కూడా అప్పటికే మొదలయింది. బ్రహ్మోత్సవాలకు కొన్ని నెలల ముందే ఆలయం గోసాయిలను (అంటే ఆలయమే నియమించిన

ఆధ్యాత్మికత శ్రీ పి.వి.ఆర్.కె. ప్రసాద్ IAS గారు తిరుమల తిరుపతి దేవస్థానముల కార్యనిర్వహణాధికారిగా పనిచేసి శ్రీవారి అనుగ్రహం పొందారు. తరతరాల శ్రీవారి దర్శించే భక్తుల వివరాలు తెలిపారు.

శ్రీనివాసుడు అందరి దేవుడు. ఆపద మొక్కులవాడని ప్రతీతి. కలియుగదైవం ఆయన, గొల్లవంశీయులకే ప్రథమ దర్శనం యిస్తారు. పేద ధనిక వర్గాల పక్షపాతాలు లేని దేవుడు, పరంధాముడు!

సన్యాసులను కాషాయాలతో, ఆలయధ్వజంతో, అధికార పత్రాలతో దేశదేశాలకు) పంపుతుంది. వారు తిరుమలవచ్చే యాత్రికులనేగాక, భక్తులు సమర్పించదలచుకున్న కానుకలను, ముడుపులను కూడా పోగుచేసి, వారి తరపున ఆలయంలో సమర్పించే వెసలుబాటు ఆలయం చేసింది. ఇలా గోసాయిలతో వచ్చిన యాత్రికులకు వసతి, భోజన, ఉచిత దర్శనం ఏర్పాట్లను ఆలయం వారే చేస్తారు"

ఆ జిల్లా కలెక్టరు, ఈ గోసాయిల భక్తుల కానుకలు, ముడుపులు మధ్యలో కాజేయకుండా, సక్రమంగా ఆలయానికి అందేట్లు భక్తితో పనిచేసేవారని రాశాడు. స్వామికి వచ్చే కానుకల గురించి చెబుతూ– "1000 రూపాయలు ఇచ్చేవారికి 'స్వామి'వారు మంచి బహుమానాలు ఇస్తారు. 500 వారికి అంతకంటె తక్కువ బహుమానాలు ఇస్తారు. అలానే వారిచ్చిన సొమ్మును బట్టి బహుమానం విలువ తగ్గుతూ వుంటుంది. స్వామివారికి నగకాని, దుస్తులుకాని వేయాలంటే 'వర్తన'కట్టేనే ఆ స్వామి వాటిని సమర్పించేది".

అభిషేకాన్ని గురించి చెబుతూ– "ఉత్సవరోజుల్లో ఈ సేవ చేయడానికి 60 రూపాయలు వసూలు చేసేవారు. పూలంగిసేవతో స్వామివారి పూల అలంకారం చూడాలంటే 12 రూపాయలు రుసుం చెల్లించాలి. సహస్రనామార్చనకి 5 రూపాయలు, ఏకాంత సేవలకు 12 రూపాయలు రుసుం. అలాగే నైవేద్యాల విషయంలో, ఆలయంవారు తయారుచేస్తే ఒక రేటు, ఆలయ బ్రాహ్మణులతో యాత్రికులు తయారు చేయించి నైవేద్యానికిస్తే ఒక రేటూ.

ఒక్కొక్క రకం ప్రసాదానికి ఒక్కొక్క ధర, 65 రూపాయల తిరుప్పావడ నుండి, సామాన్య పేదవారు చేసే 4 రూపాయల ఊకాయ్ పచ్చడి నైవేద్యం వరకు ఎవరి ఆర్థికస్థితిని బట్టి వారు చేయగలిగేట్లు ఏర్పాట్లు చేశారు. అలాగే వాహన సేవల రేట్లు అమల్లో ఉన్నాయి." ఇలా అధికారం ఉన్నవారికి, అధికారం లేకపోతే ధనం ఉండి సేవలకు రుసుం చెల్లించ గలిగినవాళ్లకు ఈ తిరుమల శ్రీనివాసుని దర్శనం సులభం.

(సాక్షి 26-4-2013 వార పత్రిక వ్యాససారం కృతజ్ఞతలు)

అప్పుడూ, ఇప్పుడూ ఆయన ధనికులకే దర్శనమిస్తున్నా, భక్తిధనం కలవారు ఎక్కడున్నా కాపాడే దేవుడు ఏడుకొండల వేంకటేశుడే!

తమిళనాట తెలుగు నాటకం

ఆంధ్రప్రదేశ్‌లో తెలుగు నాటకాలకు ఆదరణ తగ్గిపోయింది. సినిమాలమోజులో బుల్లితెర మాయలోపడి నాటకాల కరువులో ఉన్నాం. కానీ తమిళ ప్రాంతాల్లో ఏటా తెలుగు నాటకాలు ప్రదర్శితమవుతున్నాయ్. తమభాష తెలుగు కాని భాషలో ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా తమిళనాట నాటకలు ప్రదర్శితమవుతున్నాయ్. ప్రాచీన కాలం నుంచి వస్తున్న జానపద సంప్రదాయాలను కాపాడుకునేందుకు ప్రయత్నిస్తున్న ఆ తెలుగు కళాకారుల గురించి తెలుసుకోవాలంటే తమిళనాడులోని తంజావూరు జిల్లాలోని మేలటూరు గ్రామానికి వెళ్లాలి!

తెలుగుజాడలేని ప్రాంతమైన మేలటూరు అచ్చ తెనుగులో నాటకాలు ప్రదర్శిస్తూ, తెలుగు భాష గొప్పదనాన్ని చాటుతున్నారు. శ్రీలక్ష్మీనరసింహ జయంతి భాగవత మేళా నాట్య నాటకసంఘం సభ్యులు 1938 నుంచీ ఏటా నరసింహ జయంతి సందర్భంగా నాటకాలను ప్రదర్శిస్తుంటారు. మేలటూరులోని శ్రీవరదరాజ పెరుమాళ్ సన్నిధిలో నాటకోత్సవాలు జరుగుతాయి. ప్రస్తుత ఈ సంస్థ అధినేత, ఎలక్ట్రికల్ ఇంజనీరైన నటరాజన్ దుబాయ్‌లో ఉద్యోగం చేస్తున్నారు. నటరాజన్ పూర్వీకులు నెల్లూరు జిల్లా కోమందూరుకు చెందినవారు. నాలుగు తరాల క్రితమే వీరు మేలటూరుకు తరలివచ్చినట్టున్నారు. సంస్థలో 25 నుంచి 30 మంది సభ్యులుండగా, వారంతా ఎక్కువగా విదేశాల్లోనో, ఇతర ప్రాంతాల్లోనో ఉద్యోగాలు, వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. అయినా నాటకోత్సవ సమయానికి వీరంతా మేలటూరు చేరుకుంటారు. వీరిలో ఇద్దరు తమిళ తెలుగువారున్నారు. అందరూ కలిసి 10–15 రోజులపాటు రిహార్సల్స్ వేసి నాటకాలను ప్రదర్శిస్తారు. భాగవతమేళాలో సత్యహరిశ్చంద్ర, భక్త ప్రహ్లాద, రుక్మిణీ కల్యాణం, సీతా కల్యాణం మొదలైన 10 నాటకల ప్రదర్శన నడినాదిటాయి. ఇవన్నీ తెలుగు, తమిళం, సంస్కృత భాషల్లో వుండడం, విశేషం. నటరాజన్ తమిళుడైనా తెలుగు బాగా మాట్లాడగలరు.

నాటకాల్లో ఆడవేషాలు కూడా పురుషులే వేస్తారు. ఆడవేషం వేయడంలో నటరాజన్ సిద్ధహస్తుడు. తమిళ ప్రాంతంలో తెలుగు నాటకాలు ఇప్పటికీ ప్రదర్శితమవుతున్నాయి. 'తిరువయ్యూరులోని త్యాగరాజస్వామి ఆలయంలో తమిళులు కూడా తెలుగు కీర్తనలే ఆలపిస్తున్నారు. తరతరాలుగా ఈ పవిత్ర సంప్రాదాయం కొనసాగుతోంది. గతంలో ఈ నాటకోత్సవంలో కీలకపాత్ర పోషించిన రమణి కుమారుడు రఘునాథన్ తిరువయ్యారు సంప్రదాయమే ఇక్కడా కొనసాగుతోందిని వివరించారు. వెంకట్రామశాస్త్రి ఎప్పుడోరాసిన నాటకాలనే ఈ మేళాలో ప్రదర్శిస్తున్నారు.

ప్రహ్లాద చరితం, సత్యహరిశ్చంద్ర, మార్కండేయ చరితం, రుక్మిణీ కల్యాణం నాటకాలను ప్రదర్శిస్తుంటారు. భరతనాట్యం మోహినీ ఆట్టం నృత్య ప్రదర్శనలు కూడా జరుగుతాయి. దేశవిదేశాల నుంచీ సంగీత, నాటకకళాకారులు, పత్రికాప్రతినిధులు, ప్రేక్షకులు కూడా భారీగా తరలివస్తున్నారు. దీంతో ఆ వారం రోజులు గ్రామం సందడిగా కనిస్తుంది. ఈ నాటక సంఘంలోచాలామందికి తెలుగు రాదు. తెలుగు డైలాగుల్ని తమిళంలోగానీ, ఆంగ్లంలోగానీ రాసుకుని రిహార్సల్స్ చేస్తారు. సభ్యుల ఉచ్చారణ చూస్తే కచ్చితంగా వీరంతా తెలుగువారే అనుకోక తప్పదు. నటరాజన్‌తోపాటు ఆయన సోదరుడు కుమార్ కూడా ఈ నాటకోత్సవాల్లో కీలక పాత్ర పోషిస్తున్నారు. ప్రస్తుతం ఆయన బెంగుళూరులో వుంటున్నారు. వీరిద్దరినీ తమిళనాడు ప్రభుత్వం కలైమామణి అవార్డులతో సత్కరిస్తుంది. ఈ నాటకోత్సవాల్లో పద్మా సుబ్రమణ్యన్, చిత్రా విశ్వేశ్వరన్, వైజయంతిమాల వంటి ప్రముఖులు సైతం ప్రదర్శలివ్వడం విశేషం.

తంజావూరుకు 18 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఒక చిన్న గ్రామం మేలటూరు. ఆదిలో దీనిని 'అనంతపురం' పిలిచేవారని చెబుతారు. చోళుల కాలం నాటి భాగవతా మేళా ప్రదర్శనకు ఈ గ్రామం పుట్టినిల్లు. సుమారు 450 సంవత్సరాలపాటు తమిళ దేశంలో తెలుగుసాహితీ సంగీతాలను విరబూయించిన తోట మేలటూరు క్రీ.శ 1125 –1150 మధ్య పరిపాలించిన విక్రమచోళుని కాలంలో శైవారాధన ఈ ప్రాంతంలో అధికంగా వుండేది. ఆ సమయంలోనే గ్రామంలో అనంతపురీశ్వరస్వామి పేరుతో ఒక శివాలయ నిర్మాణం జరిగి, ఆలయగోడలపై 12వ శతాబ్దం నాటి పలు శాసనాలున్నాయి. 14 వ శతాబ్దంలో తంజావూరు కూడా విజయనగర రాజుల పాలనకి చేరింది.

1565లో ముస్లిం పాలకులు విజయనగర సామ్రాజ్యాన్ని ఆక్రమించుకున్న తరువాత మధ్య భారతదేశంలోని పలువురు సంగీత సాహిత్య కళాకోవిదులు తంజావూరు తరలివెళ్లారు. వీరందరికీ రెండవ నాయకరాజు అచ్యుతప&ప (1560 – 1600) ఆశ్రయం కల్పించారు. సంస్కృత, తెలుగు భాషా ప్రవీణుడైన అచ్యుతప్ప వద్ద మంత్రిగా పనిచేసిన గోవింద దీక్షితార్ సారథ్యంలో సుమారు 510 బ్రాహ్మణ పండిత కుటుంబాలు అప్పటి 'అనంతపురం' నందు నివాసం ఏర్పాటు చేసుకున్నాయి. ఈ ప్రాంతంలో తెలుగు సంస్కృతి కళావికాసం వీరిద్వారా నిరాటంకంగా కొనసాగింది. తెలుగు బ్రాహ్మణులు తమ కూచిపూడి కళా సంప్రదాయానికి అదనపు హంగులును అద్ది ప్రాంతీయ సొబగులు దిద్ది, వినూత్న 'మేళా' ప్రక్రియకు తెరతీశారు. 'మేళ+ఊర్'లను కలిపి మేలటూర్‌గా ఈ ప్రాంతం ప్రసిద్ధి చెందింది. తంజావూరు సామ్రాజ్యంలో ఒక చిన్న గ్రామంగా ఉన్న ఈ మేలటూరు ఆ తర్వాత భారతం కాశీనాథయ్య, వీరభద్రయ్య వంటి గొప్ప వాగ్గేయకారులతోపాటు విజయరాఘవనాయకరాజులనాటి నృత్య, నాటక రీతులను కొనసాగించిన గోపాలకృష్ణ శాస్త్రి, వెంకట్రామశాస్త్రి వంటివారికి పుట్టినిల్లు.

వెంకట్రామశాస్త్రి సకల విద్యా పారంగతుడు. తండ్రి వద్ద వేద, ఉపనిషత్, పురాణాల వంటి సకల శాస్త్రాలను అభ్యసించారు. సంస్కృత, తెలుగు, సంగీత, నృత్య, నాటక రంగాలలో వెంకట్రామ శాస్త్రి కృషి ఫలితంగా మేలటూరు నృత్యనాటకిలను ఒక ప్రత్యేకత అబ్బింది. శాస్త్రి ఎన్నో నృత్య నాటికలను రూపొందించినప్పటికీ 12 మాత్రమే లభ్యమవుతున్నాయి. అందులో 11 శాస్త్రి రచించినట్లు ధ్రువీకరించబడింది. శ్రీమద్భాగవతం నుంచి తీసుకున్న కథాంశాలతో శాస్త్రి ఈ నృత్యనాటికనలను రూపొందించారు. గ్రామ ఇలువేల్పు అయిన శ్రీ వరదరాజ స్వామికే అంకితమిచ్చారు.

భరతుని నాట్యశాస్త్ర సూత్రాలకు అనుగుణంగా ఉండే సంస్కృత నాటకాలను దీటుగా వెంకట్రామశాస్త్రి తెలుగు నాటకాలు నిలుస్తాయి. శాస్త్రి రచనలలో దరవులు, చిందులు సశాస్త్రీయంగా ప్రేక్షకుల హృదయాలను రంజింపచేసే విధంగా ఉంటాయి. ఈయన త్యాగరాజస్వామి, రామస్వామి దీక్షితార్లకు సమకాలీనుడిగా గుర్తించగలిగే రుజువులు లభిస్తున్నాయి. ఆయన మేలటూరులోని అనంతపురీశ్వరాలయం తూర్పు మాఢవీథిలోని ఒక చిన్న ఇంట్లోనివసించేవారనీ, శాస్త్రి గతించిన తరువాత 1855 వరకు ఆయన శిష్యులు మేలటూరు భాగవతమేళా విధానాన్ని కొనసాగించారు. భాగవతమేళా క్రమంగా అంతరించడం ప్రారంభమైంది. చివరకు మేలటూరుకు చెందిన భారతం నటేశ అయ్యర్ పట్టుదలతో 1917లో ప్రహ్లాద చరితము ప్రదర్శింపబడింది. తరువాత మళ్లీ 1938లో ఇప్పటి శ్రీలక్ష్మీ నరసింహ జయంతి భాగవతమేళా నాట్య నాటక సంఘం ఊపిరిపోసుకుంది. వెంకట్రామశాస్త్రి నివసించినదిగా చెబుతున్న భవనం నుంచే ప్రస్తుత సంఘం కార్యక్రమాలు కొనసాగిస్తూంది. కళారాధకులు తిరిగి ఆ దీపాన్ని వెలిగించి తమిళ రాష్ట్రంలో తెలుగు నాటకాన్ని కాంతిమంతం చేయడం అభినందించదగిన విషయం.

(డాక్టర్ ఎస్‌కేఎండీ గౌస్‌బాషా, ఆంధ్రజ్యోతి ప్రతినిధి, చెన్నై వ్యాససారాంశం)

సంగీత సాహిత్యాలనొకే పట్టు వస్త్రమునల్లిన 'నల్లి'!

ఉత్తరాది బాబాతో డా॥ నల్లి కుప్పుస్వామి చెట్టి

తెలుగువారి (చెన్నయ్)లో సిరిమంతుడూ, సంగీత సాహిత్య శ్రీమంతుడైన డా॥ నల్లికుప్పుస్వామి చెట్టి పుట్టినరోజు నవంబర్ 9 కావడం సంగీత విద్వాంసులకూ, సాహితీవసంతులకూ ఓ పర్వపురోజు.

పంచరంగుల చిలుకలాటి కంచి పట్టుచీరలను పట్టుకువచ్చి దానికో ప్రాధాన్యత కల్పించినవాడు డా॥నల్లి కుప్పుస్వామి చెట్టి. ఆ పట్టుచీర, వోణీలకు కేంద్రంగా వెలిసింది.– నల్లి చిన్నస్వామిచెట్టి సంస్థ బృహద్వస్త్రకేంద్రంగా విల్లసిల్లడమే గాకుండా– పానగల్లు పార్కు చుట్టూ వస్త్ర వ్యాపార సంస్థలు వెలయడానికి కూడా 'నల్లి'యే కారణం. వేంకటేశ్వరస్వామి మూలవిరాట్టు నలరించే నిడివిగల పట్టువస్త్రమును కూడా నల్లి చినస్వామిచెట్టి వస్త్రాలయం నుంచే తయారై వెడుతూంది. పదేళ్లప్రాయంలోనే, వ్యాపారనాయకుడైన నల్లికుప్పుస్వామిచెట్టి తన తండ్రి చినస్వామి చెట్టి పేరుననే వ్యాపారం చేయడం, తండ్రిపేరునే వస్త్రాలయ పేరుగా నిర్ణయించడంలో కూడా ఔన్నత్యం కనిపించినా– అందరూ నల్లి కుప్పుస్వామి చెట్టి పేరునే వ్యవహరించుకోవడంలో ఓ సంతసమైన సంతోషాన్ని కూర్చుకుంటూ అంగడిలోకి వెడతారు.

నల్లికుప్పుస్వామిచెట్టి స్వతహా సాహిత్యాభిలాషి, రచయిత, కర్ణాటక సంగీతంలోని రాగముల పేర్లన్నీ చెప్పగలవాడు. సంగీత, సాహిత్యాల కోసమే తన ఆదాయాన్నంతా వినియోగిస్తున్న అపరభోజరాజు. నేను మెచ్చేటీ కర్పూర వసంతరాయలు తన పుట్టినరోజున నేను బహూకరించే వస్త్రాలను ధరించే సౌహార్ధహృదయంకలవాడు. ఆయన పుట్టినరోజునాడే సాహిత్య వసంతం పూస్తుంది. సంగీతమకరందం సౌరభిస్తుంది.

ఆయన నిండు నూటా యిరవైయేండ్లు ఆయురారోగ్య ఐశ్వర్యాలతో విలసిల్లాలని ఏడుకొండల తేడును ప్రార్థిస్తున్నాం.

హితులూ, సన్నిహితులతో డా॥ నల్లి



మా కొద్దీ తెల్లదొరతనమూ - అని పూర్వ తెలుగు కవి అంటే- తెల్లారిదాకా తొంగనీయరా!

తెల్లారితే ఏ పన్నులు ముంచుకొత్తాయో!

-తమాషాకు మాత్రమే చదువుకోండి సుమా-

కాఫీయో, 'టీ'యో ముందెట్టుకుని సదవండి. కాకుంటే ఏదీ లేదూ! సూపుపోద్ది!!

ఇంట్లో అడుగుపెట్టారో లేదో నన్ను చూడగానే... వల వల చిన్నపిల్లాడిలా ఏడ్చాడు మా ఆయన. ఏమో అనుకుని ఊరుకోండి. ఆయనను సముదాయించాలని చూశా. కన్నీళ్ళ పర్యంతమవుతూ వెళ్ళిన నా మనసు మనసులో లేదు. ఏం జరుగుతుందో తెలియట్లేదు. నువ్వైనా కనుక్కొని చెప్పు. అంటూ ఆదేశించినట్లే అన్నారు. దీంతో అమెరికాలో ఎక్కడ ఏ హాస్పటిల్‌లో చేర్పించాలంటూ అడిగి చిరునామా తీసుకుని బైటకొచ్చా.. రాత్రి నాతో సన్నిహితంగా ఉంటూ ఎప్పటికప్పుడు ఫోన్లో మాట్లాడే ఎన్నారై మిత్రుడొకరికి ఫోన్ చేసి వివరాలు చెప్పి కుమార్ ఆరోగ్య పరిస్థితిపై వాకబు చేసి క్షేమసమాచారం అందించమన్నా. తనకు కాస్త దూరమే అయినా శని, ఆదివారాలు సెలవు కావటంతో అక్కడికి వెళ్ళి ఆసుపత్రి వెతికిపట్టుకుని కుమార్ ఉన్న రూముకి వెళ్లాడు.

తానెవరో ఎందుకొచ్చానో కాస్త పరిచయం చేసుకుని, కుశల ప్రశ్నలేస్తూనే ఇంతకీ ఎందుకు మీకు గుండె నొప్పి అంత ఎక్కువగా వచ్చింది అనీ అడిగా ఇండియాలో బాగు చేయలేనంత? అనీ ఇదంతా ఇండియాలోని పన్నుపోట్లతో వచ్చిన గుండెపోటు సార్ అంటూ ఆవేదన వ్యక్తం చేసాడు. పన్నుపోటా అదేంటి? అసలు పోట్లేంటో తెలుసుకోవాలన్న ఉత్సాహం పెరగడంతో ప్రశ్నల వర్షం కురిపించాడాయన... అందుకు తాపీగా తన పద్ద పన్నుపోట్లు వివరాలు చెప్పాడు కుమార్. వారి మధ్య సాగిన సంభాషణని రికార్డు చేసి అక్కడి నుండే వినిపించటం దేనికని మీతో చదివించే ప్రయత్నం; యధాతథంగా ఇస్తున్నా..

1. ఎన్నారై : ఇండియాలో మీరేం చేస్తున్నారు?
   కుమార్ : వ్యాపారం
   కట్టేటాక్స్ : **ప్రొఫెషనల్ టాక్స్**
2. ఎన్నారై : ఇంతకీ ఏ వ్యాపారం?
   కుమార్ : ఏదో ఇంటి ఫర్నీచర్, అలంకరణ సామగ్రి అమ్మకం.
   కట్టే టాక్స్ : **సేల్ టాక్స్**
3. ఎన్నారై : వీటిని ఎక్కడ నుండి తెప్పిస్తారు?
   కుమార్ : కొన్ని ఇతర రాష్ట్రాల నుండి మరి కొన్ని విదేశాల నుండీ!
   కట్టేటాక్స్ : **సెంట్రల్ సేల్స్‌టాక్స్ కస్టమ్స్ డ్యూటి.**
4. ఎన్నారై : ఇంత బాధపడటం ఎందుకు సొంతంగా మనుషుల్ని పెట్టుకుని చేయించుకోవచ్చుగా...
   కుమార్ : ఆ ఆ పనీ చేస్తున్నాను.
   పెద్ద వర్క్‌షాపేం ఖర్మ ఏకంగా కంపెనీయే పెట్టవచ్చు అన్నారు.
   కట్టేటాక్స్ : **ఎక్సైజ్ డ్యూటీ**
5. ఎన్నారై : పనివారు బాగున్నారా?
   కుమార్ : లేకేం చాలామందే. అందరికీ టంచనుగా ఒకటో తేదీకే జీతాలిస్తా..
   కట్టే టాక్స్ : **స్టాఫ్ ప్రొఫెషన్ టాక్స్**
6. ఎన్నారై : మరి వ్యాపారం బాగా టర్నోవర్ చేస్తోందన్న మాట
   కుమార్ : చేస్తోంది..
   కట్టే టాక్స్ : **టర్నోవర్ టాక్స్**
7. ఎన్నారై : మరి లాభాలు కూడా బాగా వస్తుండాలే..
   కుమార్ : ఫర్వాలేదు..
   కట్టే టాక్స్ : **ఇన్‌కం టాక్స్**
8. ఎన్నారై : మీ కంపెనీలో షేర్లు పెట్టిన వారికి లాభాలిస్తున్నారా?
   కుమార్ : ఎందుకివ్వట్లేదూ... డివిడెండ్ల రూపంలో అందిస్తున్నా.
   కట్టే టాక్స్ : **డివిడెండ్ డిస్ట్రిబ్యూషన్ టాక్స్**
9. ఎన్నారై : మీ కంపెనీ కోసం బ్యాంకు లావాదేవీలు చేస్తుంటారా?
   కుమార్ : అవి నిత్యకృత్యం!
   కట్టే టాక్స్ : **క్యాష్ హేండలింగ్ టాక్స్**
10. ఎన్నారై : మీ స్పాన్సర్ షిప్‌తో జరిగే ఫంక్షన్లు హోటల్స్‌లో నిర్వహిస్తుంటారా?
    కుమార్ : డిన్నర్లు, పార్టీలు చేయక తప్పదు కదా?
    కట్టేటాక్స్ : **ఫుడ్ అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ టాక్స్**
11. ఎన్నారై : వ్యాపారం అభివృద్ధి కోసం ఇతర రాష్ట్రాలు వెళ్తుంటారా?
    కుమార్ : ఇతర రాష్ట్రాలకే కాదు ఇతర దేశాలకు కూడా వెళ్తుంటా..
    కట్టేటాక్స్ : **ఫ్రింజ్ బెనిఫిట్ టాక్స్..**
12. ఎన్నారై : కస్టమర్లకు సేవలందించే నిమిత్తం సర్వీస్ కేంద్రాలు ఏర్పాటు చేసారా?
    కుమార్ : ఇతరుల నుండి మేం సర్వీస్ పొందుతున్నట్టే మా కస్టమర్లకూ సర్వీస్ కేంద్రాలు ఉన్నాయి.
    కట్టేటాక్స్ : **సర్వీస్ టాక్స్**
13. ఎన్నారై : వివిధ సందర్భాలలో కుటుంబసభ్యులకో ఇతరులకో నగదు బహుమతులిస్తుంటారా?
    కుమార్ : తప్పదు కదా
    కట్టేటాక్స్ : **గిఫ్ట్‌టాక్స్**
14. ఎన్నారై : మరి ఈ వ్యాపారంలో బాగానే సంపాదించి ఉంటారుగా?
    కుమార్ : ఉన్నంతలో కొంత బెటరే..
    కట్టేటాక్స్ : **సంపద పన్ను**
15. ఎన్నారై : మరి ఇళ్ళు స్థలాలు కొనుక్కుని ఉంటారే?
    కుమార్ : సొంత ఇంటి కోసం, ఫ్యాక్టరీ కోసం తపన తప్పుకాదుగా.
    కట్టే టాక్స్ : **స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజులు**
16. ఎన్నారై : మీ ప్రయాణం ఎక్కువగా దేన్లో?
    కుమార్ : ఎక్కువగా కార్లోనే.. అప్పుడప్పుడు సరదాగా బస్సుల్లోనూ వెళ్తా...
    కట్టేటాక్స్ : **రోడ్ టాక్స్...సర్‌ఛార్జీలు**
17. ఎన్నారై : మరి పని వత్తిడి తగ్గించుకునేందుకు సినిమాలు, షికార్లకి వెళ్తారా?
    కుమార్ : వెళ్లక తప్పదు కదా? నా కోసం కాకపోయినా ఇంట్లో వాళ్ల కోసం అప్పుడప్పుడూ.
    కట్టేటాక్స్ : **ఎంటర్‌టైన్‌మెంట్ టాక్స్**
18. ఎన్నారై : ఇవి కాక ఇంకా ఎలాంటి పన్నుల చెల్లిస్తున్నారు..
    కుమార్ : బోలెడున్నాయి...
    కట్టే టాక్స్ : నీళ్ళు రాకున్నా **వాటర్ టాక్స్, ఎడిషనల్ ఎడ్యుకేషన్ టాక్స్** ఇలా బోలెడు.
19. ఎన్నారై : ఇన్ని పన్నులు కడుతూ ఎందుకు బాధ పడుతున్నారు?
    కుమార్ : పొరపాటునో గ్రహపాటునో కాస్త లేట్ అయితే పన్ను మీద పన్ను పడుతోంది.
    కట్టేటాక్స్ : ఆలస్యానికి **అపరాధ రుసుములు, వడ్డీలు.**
20. ఎన్నారై : అది సరే ఇంకా పన్నేంటి మీపై..
    కుమార్ : పన్నులను మించిన పన్నులు
    గోడకు చెవులుంటాయ్ సుమండీ.

(2013 జూలై 10 **ఆదివారం** సంచికలో సత్యగోపాల్ గారి వ్యాస సారాంశం)